



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 21-10-2021 | VIJAYABHANU DAILY ⋆ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 34 పేజీలు : 08 వెల : 1 రూపాయి


## రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా నేతల గృహ నిర్బంధాలు..

# ముందస్తు అరెస్టులు



చిన్న వాల్తేరులో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడిని గృహ నిర్బంధం చేయడానికి వచ్చిన పోలీసులు



గుజరాతీ పేటలో మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవితో కలిసి ఆందోళనలో పాల్గొన్న ఎంపీ రామ్మోహన్‌నాయుడు

అమరావతి: తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌పై అల్లరిమూకల దాడికి నిరసనగా ఆ పార్టీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా ఎక్కడికక్కడ తెలుగుదేశం నేతలను పోలీసులు గృహనిర్బంధం చేస్తున్నారు. పలు చోట్ల ఇళ్ల నుంచి బయటకు వచ్చిన నేతలను అరెస్ట్ చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోనూ తెదేపా నేతలు నిరసనలు కొనసాగిస్తున్నారు.

బంద్ పిలుపు నేపథ్యంలో శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద తెదేపా నేతలు ఆందోళనకు దిగారు. ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి సహా పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. పలాస ఆర్టీసీ డిపో వద్ద తెదేపా నాయకులు ఆందోళన చేపట్టగా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాజాంలో ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కళా వెంకట్రావు ఇంటి వద్ద పోలీసులు మోహరించి ఆయన్ను గృహనిర్బంధం చేశారు. విజయనగరం జిల్లా పార్వతీపురంలో పలువురు నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. సాలూరు వద్ద జాతీయ రహదారిపై వాహనాలను తెదేపా శ్రేణులు నిలిపేశాయి. విశాఖ జిల్లాలోనూ పలువురు తెదేపా నేతలను ముందస్తుగా అరెస్ట్ చేశారు. టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్‌గోపాల్‌తో పాటు 10 మంది తెదేపా నేతలను అరెస్ట్ చేశారు. తెదేపా కార్పొరేటర్ ముక్కా శ్రావణి ఇంటి వద్ద పోలీసులు మోహరించారు. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలోనూ నిరసనలు కొనసాగాయి. పాడేరులో ఆందోళనకు దిగిన తెదేపా కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు.


తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావును గృహనిర్బంధం చేశారు. ఏలూరులో తెదేపా నేత బడేటి చంటి, భీమడోలులో గన్ని వీరాంజనేయులను పోలీసులు గృహనిర్బంధం చేశారు. జంగారెడ్డిగూడెం బస్టాండ్ వద్ద ఆందోళన చేస్తున్న తెదేపా కార్యకర్తలను అరెస్ట్ చేశారు. కృష్ణా జిల్లా

తరువాయి 2లో..

# చిరు వ్యాపారుల కష్టాలను కళ్లారా చూశా

**సంక్షేమ పాలనను చూసి టీడీపీ ఓర్వలేకపోతోంది : సీఎం జగన్**

**'జగనన్న తోడు' లబ్ధిదారుల ఖాతాల్లో రూ.16.36 కోట్లు జమ చేసిన సీఎం జగన్**



అమరావతి: సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చి.. కుల, మత, ప్రాంతం, పార్టీలతో నిమిత్తం లేకుండా పథకాలు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. 'జగనన్న తోడు' కార్యక్రమంలో బుధవారం ఆయన మాట్లాడుతూ, సంక్షేమ పాలనను చూసి టీడీపీ ఓర్వలేకపోంతోందన్నారు. ప్రతిపక్షం ఎలా తయారయిందో ప్రజలు చూస్తున్నారు. బూతులు తిడుతూ ప్రతిపక్ష నేతలు రాజకీయాలు చేస్తున్నారు. ఎవరూ మాట్లాడని బూతులను ప్రతిపక్షం మాట్లాడుతోంది. గతంలో మేం కూడా ప్రతిపక్షంలో ఉన్నాం. ఇలాంటి బూతులు మేం ఎప్పుడూ మాట్లాడలేదు. టీడీపీ నేతలు కావాలనే వైషమ్యాలు సృష్టించి రెచ్చగొడుతున్నారు. ప్రతిమాటలోనూ, రాతలోనూ వంచన కనిపిస్తోంది. మత విద్వేషాలను రెచ్చగొట్టేందుకు కూడా టీడీపీ వెనకాడదని సీఎం అన్నారు.

**లబ్ధిదారుల వడ్డీ సొమ్ము జమ చేసిన సీఎం జగన్**

'జగనన్న తోడు' కార్యక్రమంలో భాగంగా లబ్ధి దారుల వడ్డీ సొమ్మును బ్యాంక్ ఖాతాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జమ చేశారు. బుధవారం క్యాంప్ కార్యాలయం నుంచి బటన్ నొక్కి రూ.16.36 కోట్లు లబ్ధి దారుల ఖాతాల్లో జమ చేశారు. తొలి విడత 'జగనన్న తోడు' కింద రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించిన 4.5 లక్షల మంది చిరు వ్యాపారులకు లబ్ధి చేకూరనుంది. ఇప్పటివరకు 9.05 లక్షల మందికి రూ.950 కోట్ల రుణాలను ప్రభుత్వం అందించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ సుదీర్ఘ పాదయాత్రలో చిరు వ్యాపారుల కష్టాలను కళ్లార చూశానని సీఎం అన్నారు. చిరు వ్యాపారులు, తోపుడు బండ్లు, హస్తకళా వ్యాపారులు, సంప్రదాయ చేతి వృత్తుల కళాకారులకు 'జగనన్న తోడు' పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. వడ్డీ వ్యాపారుల చెర నుంచి చిరు వ్యాపారులకు ఈ పథకం ద్వారా విముక్తి కలుగుతుందన్నారు.

"ప్రతి ఒక్కరికీ ఏటా రూ.10వేల వడ్డీలేని రుణం అందిస్తున్నాం. ఇప్పటివరకు 9.05 లక్షల మందికి రూ.905 కోట్లు పంపిణీ చేశాం. ఇప్పటివరకు సకాలంలో చెల్లించిన 4.50 లక్షల మందికి రూ.16.36 కోట్ల వడ్డీ జమ చేస్తున్నాం. ఏడాదిలో రెండుసార్లు డిసెంబర్, జూన్‌లో 'జగనన్న తోడు' కార్యక్రమం నిర్వహిస్తాం. రుణాలు చెల్లించిన వారికి కొత్త లోన్లు ఇస్తాం. కొత్త రుణాలతో పాటు కట్టిన వడ్డీని వాపసు ఇస్తామని" సీఎం తెలిపారు.

# టెలిమెడిసిన్ సేవల్లో దేశంలోనే ఏపి టాప్

**- చిరువ్యాపారుల ఖాతాల్లో రూ 16.36 కోట్ల వడ్డీ సొమ్ము జమ**
**- ప్రవాసాంధ్ర టూరిస్ట్ పొలిటీషియన్ కోసం ఏపిలో అల్లర్లుకు స్కెచ్**
**- జగన్ జైత్రయాత్రకు మరో మూడు దశాబ్దాలు తిరుగులేదు**
**- దేశ ఆర్థిక వ్యవస్థ కుదుట పడినట్లేనని ప్రకటించిన గ్లోబల్ రేటింగ్స్ ఏజన్సీ**
**- కేంద్ర ప్రభుత్వం మత్తుమందులు, అక్రమ డ్రగ్స్ కు సంబందించి చట్టాలు కఠినతరం చేయాలి**
**- నూతన భారతావణి అవినీతికి వ్యతిరేకం, పారదర్శకతకు ప్రాధాన్యం**
**ట్విట్టర్ వేదికగా ఎంపీ (రాజ్యసభ) విజయసాయి రెడ్డి**



విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన వైఎస్ఆర్ టెలిమెడిసిన్ పథకం అత్యధిక సంఖ్యలో రోగులకు వైద్య సలహాలు అందించడం ద్వారా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ట్విట్టర్ వేదికగా పలుఅంశాలు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఇ-సంజీవిని ఔట్ పేషెంట్ సేవలు 55.63 లక్షల మంది ఉపయోగించుకోగా, రాష్ట్రంలో 47.28 లక్షల మంది ప్రయోజనం పొందారని అన్నారు. జగనన్న తోడు పథకంలో బాగంగా తొలివిడతలో రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన 4.5 లక్షల మంది చిరువ్యాపారులకు రూ16.36 కోట్ల వడ్డీ

తరువాయి 2లో..

## క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్**



శ్రీకాకుళం : క్రీడాకారులకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ వెల్లడించారు. స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ మరియు ప్రభుత్వ డిగ్రీ (బాలురు) కళాశాలల్లో జిల్లా స్థాయిలో ఒక్కరోజు నిర్వహించిన వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్ క్రీడల పోటీల కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో క్రీడా కారులను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి తెలిపారన్నారు. క్రీడలకు ఒక ఉన్నతమైన స్థానం కల్పించలనే ఉద్దేశంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో క్రీడా కారులకు కొదవలేదన్నారు. కోడి రామ్మూర్తి మైదానాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు క్రీడల శాఖ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. పివి సింధు ఒక మహిళా అయినప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని, క్రీడా కారులకు సమాజంలో అత్యంత గౌరవం ఉంటుందని పేర్కొన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని, గెలుపు ఓటములు సహజమన్నారు. జిల్లా క్రీడా సంఘం రాష్ట్రంలోనే సమర్థవంతమైనదని పేర్కొన్నారు. జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులు ఉన్నారని, క్రీడాకారులకు అండగా ఉండాలని క్రీడల మంత్రిని కోరారు. క్రీడలకు అవకాశం

తరువాయి 7లో..

## ధ్వంసమైన సామగ్రి మధ్యే చంద్రబాబు 36 గంటల నిరసన దీక్ష



అమరావతి: తెదేపా కార్యాలయాలపై దాడికి నిరసనగా నిరసన దీక్ష చేయాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించారు. రేపు ఉదయం 8 గంటల నుంచి ఎల్లుండి రాత్రి 8 గంటల వరకు 36 గంటల పాటు ఆయన దీక్ష చేయనున్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ధ్వంసమైన సామగ్రి మధ్య చంద్రబాబు దీక్ష చేపట్టనున్నారు. నిన్న జరిగిన పరిణామాలపై పార్టీ ముఖ్యనేతలతో చర్చించిన

తరువాయి 2లో..






## పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం వైయస్ జగన్ అహర్నిశలు పనిచేస్తున్నారు

**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు**



విశాఖపట్నం : పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అహర్నిశలూ పని చేస్తున్నారని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలో ప్రారంభించిన జగనన్న తోడు కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో జరిగిన వర్చువల్ కాన్ఫరెన్స్ లో మంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 31465 మందికి లబ్ది చేకూరేలా బ్యాంకులకు కట్టిన వడ్డీ కోటి తొమ్మిది లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని మంత్రి అన్నారు. లబ్దిదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. అయితే.. ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికీ కొందరు లబ్ధిదారులు బ్యాంకు వడ్డీలు కట్టనివారు త్వరగా చెల్లించాలని అన్నారు. సచివాలయ సిబ్బంది, అధికారులు వారిలో అవగాహన తీసుకురావాలని మంత్రి అన్నారు. వడ్డీ పూర్తిగా కట్టని వారు డిసెంబర్ లోపు పూర్తిగా చెల్లిస్తే.. డిసెంబర్ లోనే జరిగే మలివిడత జగనన్న తోడు కార్యక్రమంలో ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని దాదాపు లక్ష మంది వీధి వ్యాపారులకు జగనన్న తోడు అండగా నిలుస్తోందని అన్నారు. ప్రభుత్వం పేదలకు స్వర్ణయుగంగా మారిందని మంత్రి ఈసందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె. సుభద్ర, జిల్లా జాయింట్ కలెక్టర్లు వేణు గోపాల్ రెడ్డి, అరుణ్ బాబు, విశ్వేశ్వర రావు, ప్రాజెక్టు అధికారి, డి.ఆర్ డి ఎ, పలువురు అధికారులు,, లబ్దిదారులు పాల్గొన్నారు.



# బంద్‌కు బంధమేసిన పోలీసులు



మధురవాడ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం రాష్ట్రవ్యాప్త బంద్ ను మధురవాడ లో పోలీసుల ఓవరాక్షన్ తో విఫలమైంది. మునుపెన్నడూ జరగని విధంగా టిడిపి ప్రధాన కార్యాలయంపై మంగళవారం జరిగిన దాడిని నిరసిస్తూ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుమేరకు ప్రశాంత వాతావరణంలో రాష్ట్రవ్యాప్త బంద్ కు సిద్ధమవుతున్న తెలుగు తమ్ముళ్లను వేకువజామునే వారి ఇళ్ల వద్ద పీఎం పాలెం పోలీసులు అరెస్టు చేయడంపై టిడిపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, పోలీస్ వ్యవస్థ విఫలమైందని తక్షణమే 356 ఆర్టికల్ అమలుచేసి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అరెస్టయినవారిలో మొల్లి లక్ష్మణరావు, దాసరి శ్రీనివాసరావు, పిళ్ళా వెంకట్రావు, గొల్లంగి ఆనంద్ బాబు తదితరులు ఉన్నారు.

# మెరుగైన సేవలతోనే వ్యాపారాభివృద్ధి



గాజువాక : వ్యాపార అభివృద్ధికి వినియోగ దారులు ఎంతో అవసరమని వారికి మెరుగైన సేవలు అందించడం ద్వారా వ్యాపారం అభివృద్ధి జరుగుతుందని నగర మేయర్ గొలగాని వెంకట హరికుమారి పేర్కొన్నారు. పాత గాజువాక జంక్షన్ లో "గొ ఫుడీ" రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా జివిఎంసి నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొని మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలు అందించి ఆహార ప్రియులు మెప్పించాలని కోరారు. తద్వారా వ్యాపార అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైసిపి ఇన్ చార్జ్ తిప్పలదేవన్ రెడ్డి ,జివిఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్,70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, హెూటల్ నిర్వాహకులు బిజెపి నేత బాటా శ్రీను, ఉరుకూటి శ్రీనివాసరావు, ఉరుకూటి అచ్చిబాబు, పల్లా నాగు,పల్లా రాజు,చందక గోపి,దాలిబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ బూతు వ్యాఖ్యలపై చంద్రబాబు క్షమాపణ చెప్పాలి

**- బూతులు తిట్టడం వాక్ స్వాతంత్ర్యమా ?**

**- జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే వాసుపల్లి నిరసన**



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని 31వార్డ్ వైస్సార్ సెంట్రల్ పార్క్, జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సుమారుగా 300మంది పైగా వైస్సార్సీపీ నాయకులతో టీడీపీ బూతు వ్యాఖ్యలపై చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని బూతులు మాట్లాడడం వాక్ స్వాతంత్ర్యమా ? అనే నినాదంతో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర జాతి ప్రతిష్ఠ ను కించపరిచే విదంగా దిగజారుడు రాజకీయాలు టీడీపీ చేస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

భారత దేశంలోనే మన రాష్ట్ర ప్రభుత్వం లో సుపరిపాలన జరుగుతున్న... సమయంలో అవాకులు... చవాకులు ... టీడీపీ చేస్తుండటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ డా"జాన్ వెస్లీ, జీవీఎంసీ కార్పొరేటర్లు, వార్డ్ ప్రెసిడెంట్స్, వివిధ కార్పొరేషన్స్ స్టేట్ డైరెక్టర్స్, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

# తెదేపాను నిషేధించాలని ఎన్నికల సంఘాన్ని కోరతాం: బొత్స



విజయనగరం: తెదేపా అధికార ప్రతినిధి పట్టాభిరామ్ వ్యాఖ్యలపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు సమాధానం ఏంటని మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. నిన్న ఏపీలోని తెదేపా కార్యాలయాలపై దాడులు జరగడం.. ఇవాళ ఆ పార్టీ బంద్‌కు పిలుపునిచ్చి నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ఆయన విజయనగరంలో మీడియాతో మాట్లాడారు."భాజపాతో ఉన్నానంటూ చంద్రబాబు పార్టనర్ పవన్ సమర్థన సిగ్గుచేటు. సోము వీర్రాజు చంద్రబాబుకు వత్తాసు పలకడంలో ఆంతర్యమేంటి? తెదేపాను నిషేధించాలని ఎన్నికల సంఘాన్ని కోరతాం. మావోయిస్టు పార్టీకి, తెదేపాకు తేడా లేదు. తెదేపా చర్యల వల్ల రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోంది" అని బొత్స అన్నారు.



**తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ టీడీపీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా బుధవారం ఉదయం తెల్లవారుజామున కంచరపాలెం (5 టౌన్) పోలీసులు టీడీపీ యువ నాయకుడు కార్తీక్ కుట్టాను హౌస్ అరెస్ట్ చేశారు.**

# ఎట్టకేలకు ప్రభుత్వ భూమికి మోక్షం



గాజువాక : మండలంలోని 299 సర్వే నెంబర్లో ఉన్న మూడు ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యిందని రెవెన్యూ అధికారులకు, జిల్లా కలెక్టర్ కి స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజువాక తహసీల్దార్ లోకేశ్వరరావు స్పందించారు. సర్వేనెంబర్ 299 లో ప్రభుత్వ భూమిని ఎట్టకేలకు బుధవారం స్వాధీనం చేసుకుంటూ బోర్డు ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల క్రితం ఈ ప్రభుత్వ భూమిని స్థానిక తేదేపా కార్పొరేటర్ సర్వే నెంబర్లు మార్చి కబ్జాకు పాల్పడ్డాడని, దీనిలో ఇళ్ల నిర్మాణం కూడా చేపట్టారని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు స్పందించి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 5 కోట్ల రూపాయల విలువ ఉంటుందని ఎంఆర్ఓ లోకేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జాకు పాల్పడినవారిని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# శ్రీహరిపురం కూడలి లో తెదేపా శ్రేణులు నిరసన



ములగాడ : పశ్చిమ నియోజకవర్గం శ్రీహరిపురం ప్రధాన రహదారి వద్ద తెలుగుదేశంపార్టీ నేతలు, కార్యకర్తలు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం రాత్రి విశాఖతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ కార్యాలయాలపై వైసీపీ దాడులకు నిరసనగా బుధవారం బంద్ కు తెదేపా అధిష్టానం పిలుపినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడే టీడీపీ నేతలను అరెస్టులు చేశారు. శ్రీహరిపురంలో ప్రధాన కూడలి వద్ద రాష్ట్ర తెదేపా కార్యదర్శి మూర్తి యాదవ్ ఆధ్వర్యంలో. తెదేపా శ్రేణులు నిరసనలు ప్రదర్శిస్తూ రోడ్డుపై బైఠాయించారు. వైకాపా ప్రభుత్వ విధానాలపై విమర్శల బాణాలు సంధించారు. రానున్న రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని మూర్తి యాదవ్ అన్నారు. అయితే అక్కడకు చేరుకున్న మల్కాపురం పోలీసులు నాయకులను కార్యకర్తలను, అదుపులోకి తీసుకున్నారు. ఈ నిరసన కార్యక్రమం లో తెదేపా శ్రేణులు పోతబత్తుల శ్రీనివాస్, రాము, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ముందస్తు అరెస్టులు



నూజివీడు బస్టాండ్ వద్ద ఆందోళనకు దిగిన తెదేపా నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. పెడనలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాగిత కృష్ణప్రసాద్‌ను గృహనిర్బంధం చేశారు. విశాఖలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, విశాఖ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావులను గృహనిర్బంధం చేశారు. గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమను పోలీసులు అరెస్ట్ చేశారు. విజయవాడ బస్టాండ్ వద్ద టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో నేతలు నిరసన తెలిపారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. పశ్చిమగోదావరి జిల్లా దుగ్గిరాలలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఇంటి నుంచి బయటికి రాకుండా పోలీసులు అడ్డుకున్నారు. అయినా చింతమనేని తన వాహనంలో ఇంటి నుంచి బయటకు వెళ్లారు. పోలీసులు ఆయన వాహనాన్ని అనుసరిస్తున్నారు.

తెదేపా నేతల నిరసనల నేపథ్యంలో గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోలీసులు మోహరించారు. వినుకొండ ఆర్టీసీ డిపో వద్ద బస్సులను తెదేపా శ్రేణులు అడ్డుకోవడంతో పలువురు కార్యకర్తలను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. నరసరావుపేటలో తెదేపా శ్రేణులు ర్యాలీ చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అరవిందబాబును అరెస్ట్ చేసి ఆయన్ను శావల్యాపురం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ వద్ద తెదేపా కార్యకర్తలు, నేతలు నిరసన తెలిపారు. బస్సులు వెళ్లకుండా అడ్డుకున్నారు. మార్కాపురం డిపో ఎదుట తెదేపా నేతలు ఆందోళన చేపట్టారు. బస్సులు కదలకుండా గేటు ముందు బైఠాయించారు. నెల్లూరు జిల్లాలోనూ తెదేపా నేతలు ఆందోళనలు కొనసాగించారు. నెల్లూరు-కడప జాతీయ రహదారిపై నేతలు బైఠాయించారు. దీంతో ఆ మార్గంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఆందోళన చేపడుతున్న పలువురు నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు.

రాయలసీమ జిల్లాల్లోనూ ఆందోళనలు, నిరసనలు కొనసాగాయి. చిత్తూరు జిల్లాలో పలుచోట్ల తెదేపా నేతలను గృహనిర్బంధం చేశారు. తిరుపతిలో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, నరసింహ యాదవ్ ఇళ్ల వద్ద పోలీసులు మోహరించారు. తిరుమల వచ్చే యాత్రికులకు అసౌకర్యం కలిగించవద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కడప జిల్లా రాజంపేటలో బస్సులను అడ్డుకున్న తెదేపా నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. మైదుకూరులో తితిదే మాజీ ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్‌ను అరెస్ట్ చేశారు. తెదేపా ఆందోళనల నేపథ్యంలో కడప ఆర్టీసీ బస్టాండ్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఎమ్మెల్సీ బీటెక్ రవి సహా ఆ పార్టీ నేతలు అమీర్‌బాబు, హరిప్రసాద్, లింగారెడ్డి, పుత్తా నరసింహారెడ్డిలను గృహనిర్బంధం చేశారు. కర్నూలు జిల్లా ఆదోనిలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, మంత్రాలయం తెదేపా ఇన్‌ఛార్జ్ తిక్కారెడ్డి, ఆలూరులో కోట్ల సుజాతమ్మ, కర్నూలులో తెదేపా నేత సోమిశెట్టి వెంకటేశ్వర్లు, డోన్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కేఈ ప్రభాకర్, నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఫరూక్, బనగానపల్లెలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డిలను పోలీసులు గృనిర్బంధం చేశారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలువురు తెదేపా నేతలను ముందస్తుగా అరెస్ట్ చేశారు. గుంతకల్లులో జితేంద్రగౌడ్‌ను గృహనిర్బంధం చేశారు.



# టెలి మెడిసిన్ సేవల్లో దేశంలోనే ఏపి టాప్

సొమ్మును వారి ఖాతాల్లోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జమచేసారని అన్నారు. పాదయాత్రలో చిరువ్యాపారుల కష్టాలు కళ్లారా చూసానని ముఖ్యమంత్రి గుర్తుచేసుకున్నట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షనాయకుడు, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును ప్రవాసాంధ్ర టూరిస్టు పొలిటీషియన్ గా విజయసాయి రెడ్డి అభివర్ణించారు. ఆయన ఆంధ్రాకు వస్తున్నాడని తెలియగానే రాష్ట్రంలో ఆ పార్టీ నేతలు అల్లర్లు సృష్టించేందుకు ప్లాన్ చేసారని అన్నారు. కొందరితో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయించి మీడియాలో హడావిడి చేయిస్తున్నారని అన్నారు. ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజారంజక పాలన ద్వారా సాగిస్తున్న జైత్రయాత్రకు మరో మూడు దశాబ్దాల వరకు ఎదురుండదని, కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ దేశంలోనే అత్యంత ప్రజాధరణ కల్గిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి కీర్తింపబడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 175 నియోజక వర్గాల్లోనూ వైఎస్ ఆర్ ఆసరా మహిళల సంబరాల రీసౌండ్ ఢిల్లీవరకు వినిపించిందని పేర్కొన్నారు. కష్టకాలంలోనూ మహిళల ఖాతాల్లో రూ 650 కోట్లు జమచేయడం సాధారణ విషయం కాదని అన్నారు. కరోనా భారిన పడి కుదేలైన దేశ ఆర్థిక వ్యవస్థ తిరిగి కుదుటపడిందని గ్లోబల్ రేటింగ్స్ ఏజన్సీ మూడీస్ ప్రకటించడం శుభపరిణామమని పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగం నెగిటివ్ రేటింగ్ నుంచి తేరుకొని స్థిరమైన స్థాయికి చేరుకుందని ఏజన్సీ పేర్కొవడం ఆనందదాయకమని అన్నారు. ప్రస్థుతం 7.1% ఉన్న జిడిపి వచ్చే సంవత్సరంలో 9.3 శాతానికి ఎగబాకుతుందని మూడీస్ సంస్థ అంచనా వేసిందని అన్నారు. దేశంలో మత్తుమందులు, అక్రమ డ్రగ్స్ కు సంబందించిన చట్టాలను కేంద్ర ప్రబుత్వం కఠినతరం చేయాలని విజయసాయి రెడ్డి డిమాండ్ చేసారు. 1985 ఎన్ డి పి ఎస్ యాక్ట్ ను సవరించి మత్తుమందులు, అక్రమ డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేసారు.వెబ్ మరియు సంకేతిక ఆధారిత డ్రగ్స్ వ్యాపారంపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని నియంత్రించాలని డిమాండ్ చేసారు.

ఈ నూతన భారతావణి ఏకరమైన అవినీతికైనా పూర్తిగా వ్యతిరేకమని, ప్రతి అంశంలోని పారదర్శకతకు అంత్యంత ప్రధాన్యత ఇస్తుందని సిబిఐ & సివిసి సంయుక్త సమావేశంలో దేశ ప్రధాని మోడి చేసిన స్పూర్తిదాయక ప్రసంగంపై తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని, ప్రతి భారతీయుడు గుర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ మేరకు మన సంకేతిక సామర్ధ్యము అవినీతి రహిత భారతదేశ నిర్మాణానికి, పారదర్శకతకు సాధ్యపడుతుందని అన్నారు.

# ధ్వంసమైన సామగ్రి మధ్యే చంద్రబాబు 36 గంటల నిరసన దీక్ష

అనంతరం చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. తెదేపా కార్యాలయాలపై జరిగిన దాడులకు సంబంధించి కొన్ని కీలకమైన అంశాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షాను కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరారు. శనివారం దిల్లీ వెళ్లి ఆయన్ను కలిసేందుకు సమయం అడిగారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి, రాష్ట్రంలో పరిణామాలపై అమిత్‌షాకు చంద్రబాబు ఫిర్యాదు చేయనున్నారు.

## జగన్ సుపరిపాలనను ఓర్వలేక

# బురద జల్లుతున్న ప్రతిపక్షాలు



గాజువాక : రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలనను ఓర్వలేక ప్రతీ పక్ష పార్టీలు బురద జల్లు తున్నాయని దీన్ని ప్రజలు గమనిస్తున్నారని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. తెదేపా నేత పట్టాభిరం వైకాపా ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గాజువాక వైకాపా శ్రేణులు బుధవారం నిరసన ప్రదర్శించారు. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ నాయకులు పట్టాభి,ఇతర టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాకతీయ ఆర్చ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహా నికి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లా డుతూ ప్రజాభిమానం మెండుగా ఉన్న జగన్మోహన్రెడ్డిపై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, వారికి గట్టి గుణ పాఠం చెబుతామని హెచ్చ రించారు. వినతి పత్రం అందజేసిన వారిలో డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు, 65వ వార్డు కార్పొరేటర్ కేబుల్ మూర్తి, మంత్రి రాజశేఖర్, స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ మొల్లి చిన్న, స్టేట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ డైరెక్టర్ బోగది సన్నీ, 87వ వార్డు ఇంచార్జి కోమటి శ్రీనివాసరావు, 76వ వార్డు ఇంచార్జి దొడ్డి రమణ, బొడ్డ గోవింద్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంత్రి మూర్తి, పల్లా పెంటరావు, మాజీ కౌన్సిలర్ కొయ్యి భారతి, నిర్మలారెడ్డి, శ్రీని చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోమటి రమాదేవి, గంట్యాడ గురుమూర్తి, గొందేసి రమణారెడ్డి, మంత్రి మంజుల, దుగ్గప దానప్ప,సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై దాడులకు నిరసనగా

# శాంతియుతంగా నిరసన తెలిపితే పోలీసులు అక్రమ అరెస్టులా?



విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ కార్యాలయాలపై వైసీపీ గూండాలు, రౌడిలు, అల్లరి మూకల దాడులు నిరసనగా శాంతి యుతంగా నిరసన తెలిపితే విశాఖ పోలీసుల అక్రమ అరెస్టులు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధికార ప్రతినిధి విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 35 వా ప్రెసిడెంట్ బచ్చ రాము, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పొడుగు కుమార్, 34 వార్డు నాయుకుడు పుక్కాలా అప్పన్న, 30వార్డు అధ్యక్షుడు సీఎం రమణ, టీఎన్ఎస్ఎఫ్ కార్యనిర్వాహక కార్యదర్శి దుర్గా రెడ్డి, ఆఫీస్ కార్యాలయ కార్యదర్శి సురేంద్ర, 29వ వార్డు అధ్యక్షులు పరదేశి యాదవ్, పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు అనంతలక్ష్మి, పార్లమెంటు, ప్రధాన కార్యదర్శి, సత్యవతి, 37 ఏడవ అధ్యక్షుడు కోనాడ చిన్న, రాష్ట్ర మహిళా వైస్ ప్రెసిడెంట్ గొడి అరుణ, 25 వ వార్డు సెక్రటరీ ఈ వాసు తదితరులను టూటౌన్ లో అరెస్ట్ చేయడం జరిగింది.

# పట్టాభి అనుచిత వ్యాఖ్యలు మానుకో

## - బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము

**మూడు రోడ్ల కూడలిలో వైసీపీ నేతలు, కార్యకర్తలు మానవహారంగా నిలబడి నిరసనలు**



సబ్బవరం : పట్టాభి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కోటాన రాము పేర్కొన్నారు . మండల కేంద్రంలో మూడు రోడ్డు కూడలిలో బుధవారం వైసిపి నేతల ఆధ్వర్యంలో పట్టాభి చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనల గలం వినిపించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు కోటాన రాము మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఇది ఓర్వలేక టిడిపి వారు రాద్ధాంతాలు చేస్తున్నారని, జగన్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత ఒక్క జగన్మోహన్రెడ్డి కే దక్కిందన్నారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఏ ఒక్క హామీ నెరవేర్చలేక పోయారని ఎద్దేవా చేశారు. ప్రజలకు జగనన్న మంచి పరిపాలన అందిస్తున్నారని అన్నారు. మహిళను గాని, రైతులను గాని ,వృద్ధులకు అందరికీ చేదోడువాదోడుగా ఉంటూ దేశంలోనే నెంబర్ వన్ ముఖ్యమంత్రి గా ఉన్నారని ఇటువంటి ముఖ్యమంత్రి ఎక్కడ లేరని అన్నారు. పట్టాభి లాంటి వారు స్థాయి మరిచిపోయి మాట్లాడుతున్నారని ఎంతవరకు సబబు అని అన్నారు. టిడిపి వారు ఎంత గింజుకున్నా ప్రజలు వైసిపి పక్షాన ఉన్నారు .స్థానిక సంస్థల ఎన్నికలలో మున్సిపాలిటీ ఎన్నికల్లో వైసీపీ విజయఢంకా మోగించిదన్నారు. టిడిపి వారు అవాకులు చవాకులు పేలక ప్రజలలోకి వెళ్లి ఎన్నికల్లో గెలవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లితుంపాల అప్పారావు, ఎంపీపీ బొకం రాము నాయుడు ఎక్స్ ఆర్ఇసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణ మూర్తిలి జిల్లా అధికార ప్రతినిధి వనం అచ్చునాయుడు, వైస్ ఎంపీపీ బుజ్జి, సూర్యనారాయణ. కర్రి బాబులి, కపుసెట్టి శేషు బాబు, సేవాదళ్ అధ్యక్షులు శేఖర్, మహిళ అధ్యక్షురాలు పద్మ, కో ఆప్షన్ మెంబర్ గొర్లి నూకరాజు, యువజన అధ్యక్షులు ఎడ్ల నాయుడు, బయిల పూడి దేముడు బాబు, పద్మ మరియు సర్పంచ్లు ఎంపీటీసీ లు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అభయాంజనేయ 9వ వార్షికోత్సవం



ములగాడ : పశ్చిమ నియోజవర్గం జీవీఎంసీ 59వ వార్డు హనుమాన్ నగర్ లో శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ 9వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వ హించారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డ్ కార్పొరేటర్ పుర్రె పూర్ణశ్రీ, వార్డ్ వైకాపా అధ్యక్షులు సురేష్ పాల్గున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి పూర్ణశ్రీ చేతుల మీదుగా ఆలయ కమిటీ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాధములు ఇచ్చి కార్పొరేటర్ దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో లో గ్రామ గౌరవ అధ్యక్షులు రేవల్ల సత్యనారాయణ ,పూడి విజయ భాస్కర్ ,ఆలయ కమిటీ అధ్యక్షులు రొంగలి ప్రసాద్ ,గ్రామ అధ్యక్షులు స్వామి, ఉపాధ్యక్షులు మదన్ మోహన్, కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు భక్తులు పాల్గొన్నారు.

## 35వవార్డులో సచివాలయాలను సందర్శించిన

# వైయస్ఆర్సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు



విశాఖపట్నం : రాష్ట్రం సంక్షేమం కోసం ప్రజలు అందరూ సుఖంగా ఉండేలా సచివాలయ వ్యవస్థ నిర్వహించారు అని మన 35వవార్డు వైయస్ఆర్సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు అన్నారు. 204 207 208 సచివాలయాలను తనికీ చేశారు. హాజరు బుక్స్ చెక్ చేశారు. ప్రజలు కి ఇచ్చిన మాట ప్రకారం ఈ లాంటి కరోనా సమయంలో కరోనా వెకేషన్స్ వాలంటీర్ల ద్వారా ప్రతీ ఒక్కరికి అందే దిశగా కృషి చేశారు. ఈ రాష్ట్రంను ముందుకు నడిపిస్తున్న నాయకులు మన వైయస్.జగన్ మోహన్ రెడ్డి అని మన 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చెప్పారు. బుధవారం సచివాలయం సందర్శించారు మన విల్లూరి భాస్కర రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి ఒక పెద్ద కొడుకు లాంటి వారు అని, ఈ విధంగా పారదర్శకంగా పరిపాలన రాష్ట్రంలో సుభిక్ష పరిపాలనా చేస్తున్నారు అని చెప్పారు. ప్రజలు చల్లగా సుఖంగా ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ కాల్పుల ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి

**పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి**

**మరియు ఏపీ మెడికల్ బోర్డు సభ్యులు తమర్భ నర్సింగరావు**





పాడేరు : ఎస్టి కమిటీ చైర్మన్ను కలిసిన కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి, తెలంగాణ పోలీసులు గాలిపాడు గ్రామస్తులు జరిపిన అక్రమ కాల్పులు మానవ హక్కులకు విఘాతమని, మా గిరిజనుల ప్రాణాలకు భద్రతలేదని, తెలంగాణా పోలీసులు, ఎ.పి.పోలిసులతో ఏమాత్రం సమ న్వయము చేసుకోకుండా, చట్టాలను తమ చేతులలోకి తీసుకొని, అమాయక గిరిజనులపై కాల్పులు జరిపే హక్కు ఎవరిచ్చారని అడిగారు.జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, ఇది గిరిజనుల ప్రాణాలకు నేటి సమాజంలో ఎంత భద్రత ఉందో తెలియజేస్తుందని చెప్పారు. తక్షణమే దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని మెమొరాండం అందిచారు. కాల్పులకు పాల్పడిన బాధ్యులను కఠినముగా శిక్షించాలని కోరారు. మా అమాయక గిరిజనులకు న్యాయం చేయాలని కోరారు. సమస్యను విన్న ఎస్.టి. కమిటీ చైర్మన్ గారు , జరిగిన సంఘటన చాలా అన్యాయమైన చర్య అని, దీనిపై సమగ్ర విచారణ జరిపించుటకు చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# టీడీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలపై నిరసన



పాడేరు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై టిడిపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వ్యతిరేకిస్తూ వైసీపీ పార్టీ మండల నాయకులు రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు గారి ఇ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి పై ప్రజాస్వామ్య బద్దంగా పోరాడలేక టిడిపి ఇంతటి దిగజారి వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. టిడిపి నాయకులు లోకేష్, పట్టాభి చేసిన అనుచిత వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వారు వెంటనే ముఖ్యమంత్రి కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి నివాస గృహం నుండి ఆర్ టీ సి కాంప్లెక్స్ మీదుగా ఓల్డ్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేస్తూ వస్తున్న వైసిపి నాయకులను ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా పోలీసులు అడ్డుకున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ర్యాలీ చేస్తున్నారని కాసేపు పోలీసులకు వైసీపీ నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది.

దీంతో రోడ్లో బైట యించి నినాదాలు చేశారు.అక్కడి నుండి ముందుకు సాగడానికి పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి కిముడు గాయత్రీ దేవి,తో పాటు సర్పంచులు ఎంపిటిసిలు వైఎస్ఆర్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నేతల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ

## వైసీపీ నాయకులు మానవహారం



భీమునిపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి పై టీడీపీ నేతల అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ భీమిలి నియోజకవర్గం తగరపువలస అంబెడ్కర్ కూడలి వద్ద 1,2 వార్డు నాయకుల ఆధ్వర్యంలో మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఎంపీపీ వాసు రాజు, వైస్ ఎంపీపీ బోని బంగారు నాయుడు, నాలుగవ వార్డ్ కార్పొరేటర్ డి కొండబాబు, ఒకటి రెండు వార్డ్ నాయుకులు అక్కరమాని రాము నాయుడు, ఎస్.కరుణాకర్ రెడ్డి,అక్కర మాని చినబాబు, పందిరి విజయ్, ఎస్ వంశీ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకుల నిరసన



గొలుగొండ : గుంటూరు కేంద్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా బుధవారం కేడిపేటలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బస్సులను ఆపి నిరసనకు దిగారు. అదేవిధంగా షాపులను మూసివేసి స్వచ్ఛందంగా బందుకు పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా వేణుగోపాల్ మాట్లాడారు. తెదేపా కార్యా లయాలపై వైకాపా శ్రేణులు దాడులకు పాల్పడితే బెదిరే పరిస్థితి లేదన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలను బెదిరిస్తే ఎదురిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు జమీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయభాను

సంపాదకీయం

## వ్యవసాయాన్ని సుస్థిరపరచాలి

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

# బౌద్ధ తీర్థయాత్రకు ఊతం.. కుషీనగర్ ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోదీ



కుషీనగర్: ఉత్తరప్రదేశ్‌లోని మూడో అంతర్జాతీయ విమానాశ్రయమైన కుషీనగర్ ఎయిర్‌పోర్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, యూపీ గవర్నర్ ఆనందిబెన్ పటేల్, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. శ్రీలంక నుంచి 120 మంది బౌద్ధ సాధువులు, ప్రముఖులతో కూడిన తొలి విమానం ఈ ఎయిర్‌పోర్టుకు నేడు చేరుకోనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "దశాబ్దాల ఆశలు, కలలకు ఫలితమే కుషీనగర్ ఎయిర్‌పోర్టు. ఈ రోజు నా ఆనందం రెట్టింపైంది. ఎంతో సంతృప్తిగా ఉంది. ఇది కేవలం విమానయాన సదుపాయం మాత్రమే కాదు. దీని వల్ల పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుంది. ఎంతోమందికి ఉపాధి కల్పిస్తుంది. దీనివల్ల ఈ ప్రాంతం ఆర్థికంగా మరింత వృద్ధి చెందుతుంది" అని తెలిపారు. కుషీనగర్ బౌద్ధులకు అత్యంత ప్రసిద్ధ క్షేత్రాల్లో ఒకటి. గౌతమ బుద్ధుడు మహాపరినిర్వాణం పొందినది ఇక్కడే. అందుకే ప్రపంచవ్యాప్తంగా బౌద్ధ సాధువులు ఏటా ఇక్కడకు వస్తుంటారు. వీరికి సౌలభ్యం కల్పించడంతో పాటు బౌద్ధ తీర్థయాత్రను మరింత ప్రోత్సహించే విధంగా కుషీనగర్‌లో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు రూ.260కోట్లతో దీన్ని నిర్మించారు.



**వాల్మీకి మహర్షికి సీఎం జగన్ నివాళి**

వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్థసారధి, సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలశిల రఘురామ్ పాల్గొన్నారు.




మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జాయింట్ కలెక్టర్లు ఎం .వేణుగోపాలరెడ్డి, పి.అరుణ్ బాబు వాల్మీకి చిత్రపటానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచ వ్యాప్తంగా ఆదర్శంగా నిలిచిందన్నారు. సంస్కృతంలో పద్యాలు వ్రాసిన తొలి కవి అని, ఆయన రచించిన రామాయణాన్ని ఆదికావ్యంగా అంటారన్నారు. వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకొనే అవసరం ఎంతైన ఉందన్నారు. వేటగాడుగా , బందిపోటుగా ఉన్న వాల్మీకి మహారుషిగా మారి రామాయణ కావ్యాన్ని దేశానికి అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్.డి.ఓ పెంచల కిశోర్, డిడి బి.సి సంక్షేమశాఖ రాజేశ్వరి , జిల్లా అధికారులు హాజరైయారు.

కవి సమయం

## మధుర భాషణం

మధుర భాషణం శాంతిమయ జీవవానికి సోపానం
ఓదార్పు నిచ్చే ఒక మంచి మాట
వెన్నెల లాంటి చల్లదన్నానిచ్చే ఒక హిత వచనం
జీవితాలను ధైర్యమిచ్చి నిలబెడతాయి
ప్రేమతో కూడిన మధురమైన పలుకులు
నడి సంద్రం లో కొట్టుకొని పోవు వారికి దొరికే ఆలంబన వంటివి
మధుర భాషణం గావించలేని వారు రజో గుణ సంపన్నులు
అసుర సమానులు, అనుక్షణం కొండంత పాపాన్ని సమకూర్చుకుందురు
కటువైన మాటలు గోడకు కొట్టిన బంతుల వంటివి
మరింత వేగం గా, తీవ్రం గా, కటువుగా వచ్చి విసిరిన వారికే తగులును
మనం నాటిన విత్తనాల పంట మనమే అనుభవించక తప్పదు
మధుర భాషణమును చేసిన బుద్ధుడు, మహమ్మద్, జీసస్ మనకు ఆధారం
అందుకే సమాజం లో సత్యం, ధర్మం, అహింస స్థాపనకు
ఆనందమయ సమ సమాజ నిర్మాణమునకు
మధుర భాషణమనే సద్గుణమును అలవర్చుకుందాం
మహనీయిలుగా చరిత్రలో సుస్థిర స్థానమును సాధించుకుందాం

...కవిత రచన
సి . ప్రతాప్

## పంచాంగం

| మాసం : ఆశ్వీయుజ; తిథి : బ॥పాడ్యమి రా.8.30; అశ్విని మ.3.56; వ.ఉ.11.34 ల 1.18; వ.రా.2.22ల 4.06. | గురువారం 21-10-2021 |
|---|---|

**మేషం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **మిథునం** : ఎల్‌ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెం టేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదాపడతాయి. ఉద్యో గస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్ర బృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరి ష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్యలెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ అంత రంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. **మీనం** : ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కథలు



**భా**రత దేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకునేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

## పట్టాభి వ్యాఖ్యలు
# ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

**- ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ**



దేవరాపల్లి : ప్రజాస్వామ్యంలో ప్రాథమిక విధానాలపై మాట్లాడే హక్కు, ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని ఆ విధానాలపై మాట్లాడాలి తప్ప శృతిమించి వ్యక్తిగత దూషణలు చేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదికే విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి. రమణ అన్నారు. మంగళవారం రాష్ట్రంలో నెలకొన్న పరిణామాలపై ఆయన ఈ విధంగా స్పందించారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసేవారు ఏ పార్టీలో ఉన్నా ఎంతటి వారినైనా ప్రోత్సహించరాదని అన్నారు. బాధ్యతా యుతమైన స్థానాల్లో ఉన్నవారు ఇంకా బాధ్యతగా ఉండాలని లేకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు. ప్రజాస్వామ్యంలో పాలకులు సేవకులని ప్రజలే యజమానులన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలుసునని, కానీ పట్టాభి గారి మాటలు హద్దులు మీరి ఉన్నాయని వ్యక్తిగత దూషణలు చేయడం ద్వారా ప్రజలను రెచ్చ గొట్టి లబ్ధి పొందాలనుకోవడం ప్రజాస్వామ్యంలో దురదృష్టకరమైన విషయమని అన్నారు. పట్టాభి లాంటి వారు ఏ పార్టీవారైనా ఎంతటివారైనా చట్టపరమైన చర్యలు తీసు కోవాలని లేనిచో ఇది ప్రజాస్వామ్యానికే ప్రమాద కరమని అన్నారు.

## వైభవంగా
# శ్రీఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



గాజువాక: నియోజకవర్గం జివిఎంసి 71 వ వార్డు విశ్వేశ్వర నగర్ లో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక వైఎస్సా ర్సీపీ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ పెద్దలు దేవన్ రెడ్డి చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో 85వ వార్డు వైఎస్సార్సీపీ ఇన్చార్జ్ ఇల్లపు ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు వైఎస్ఆర్ సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## టీడీపీ జాతీయ కార్యాలయంపై జరిగిన దాడులను నిరసిస్తూ
## మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం



పాడేరు: టీడీపీ జాతీయ కార్యాలయంపై, రాష్ట్రంలో పలుచోట్ల జరిగిన దాడులకు నిరసిస్తూ నేడు తెలుగుదేశం రాష్ట్ర బంద్ కు పిలుపు నివ్వడం జరిగింది. ఈ సందర్భంగా నిరసన తెలిపారు. పాడేరు నియోజకవర్గ టీడీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరీ అద్వర్యం లో బందు కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు పై వచ్చి టీడీపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ నిరసనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగరాజు,విజయ రాణి, జ్యోతి కిరణ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంను సందర్శించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర



భీమునిపట్నం : స్థానిక ఎంపీడీఓ కార్యా లయాన్ని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఏ.సుభద్ర బుదవారం సందర్శించారు. పదవి చేపట్టిన తరువాత తొలిసారి ఇక్కడకు వచ్చారు. ఆమెను ఎంపిడిఓ పి.వెంకట రమణ సిబ్బంది సత్కరించారు. అనంతరంఅధికారులతో సమావేశమై సంక్షేమ అభివృద్ధి పధకాలు సక్రమంగా అమలు జరిగే విదంగా చూడాలని అధికారుల ను కోరారు.


**In the Honourable Court of VII Addl. Senior Civil Judge at Visakhapatnam**

**O.S.183/2019**

**Between : M.V.Jagannadham ...Plaintiff**
**And :**
**Jampana RamaSita & 3 others ...Defendants**

**To**
**D1: Jampana RamaSita**
**W/o. J.Satya Narayana Raju**
**Flat No.101, Ventage Apartment**
**East Point Colony, Visakhapatnam.**
**D2: Lakshmi Prathima**
**W/o. J.Rama Raju -do-**
**D3: Jampana Srinivasa Raju**
**-do-**
**D4 :J.V.G. Krishnam Raju**
**-do-**

**NOTICE**

Please take notice that the above named plaintiff filed the above suit against you for permanent Injunction and the matter coming for your appearance and stands posted to **03-11-2021** on that day you personally or through an Advocate attend before the above Honourable court at **10-30 A.M.** failing which the Honourable Court is decided under the court of law.

**Jakka Nageswara Rao**
**Advocate**
**D.No.21-226, Chinagadhili**
**Visakhapatnam - 530040**
**Mobil : 9553333205**


## కొట్లాట ఘటనలో ఐదుగురిపై కేసు

మాకవరపాలెం : మండలంలో సోమవారం జరిగిన కోట్లాట ఘటనకు సంబంధించి ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. లచ్చన్నపాలెంలో అప్పు ఇచ్చిన నలుగురు సోదరులకు, అప్పు తీసుకున్న ఇద్దరు అన్నదమ్ముల మధ్య జరిగిన కోట్లాటలో నలుగురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై అందిన ఫిర్యాదు మేరకు పోతల రాజబాబు, వరహాల బాబు, నాగమణి, పద్మిని, యర్రయ్యమ్మపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

# పరవాడలో జగనన్న స్వచ్ఛ సంకల్పం - క్లీన్ ఆంధ్రప్రదేశ్

## ముఖ్య అతిథిగా పరవాడ ఎంపీపీ పైల హాజరు





పరవాడ : పరవాడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామీణ, పట్టణ, నగర ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడమే లక్ష్యంగా రూపొందించిన జగనన్న స్వచ్ఛ సంకల్పం- క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరవాడ మండల ఎం.పి.పి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు హజరై ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ప్రతిజ్ఞ చేసి స్వచ్ఛ సంకల్పం పై ఒక ధ్రువ పత్రాన్ని విడుదల చేసారు. ఈ సందర్భంగా పరవాడ మండల ఎం.పి.పి పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు మాట్లడుతూ పరిశుభ్రతే ప్రగతికి సోపానం అని భావించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.గ్రామాలు, పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా స్వచ్ఛ భారత్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఒక మహాయజ్ఞాన్ని చేపట్టిందని, ఇందులో భాగంగానే ప్రతీ ఇంటి నుంచి చెత్తను సేకరించేందుకు 4,097 చెత్త సేకరణ వాహనాలను ప్రారభించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఉన్నత లక్ష్యంతో చేపట్టిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేసేందుకు అధికారులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు , పరవాడ మండల వైస్ ఎం.పి.పి బంధం నాగేశ్వరరావు ,పెందుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు, నాయుడు పాలెం సర్పంచ్ కుండ్రాపు సీతారామయ్య,తిక్క వాన్నిపాలెం సర్పంచ్ చేపల మసేను, పి.బోనంగి సర్పంచ్ బండారు కల్పన రాజ్ శేఖర్, మాజీ అర్ ఇసియస్ చైర్మన్ చల్లా కనకరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, రావాడ సర్ంచ్ మోటూరు సన్యాశి నాయుడు, పరవాడ మండల వ్యవసాయ కమిటి చైర్మన్ కోనరామారావు,పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ ఎంపీటీసీ కావలి రాజు, ముత్యాలమ్మపాలెం ఎంపిటిసి అర్జిల్లి రవిదేవి, పరవాడ ఎంపిడిఒ హేమ సుందరరావు, ఈఒఅర్ డి పద్మజ , ఎమ్ ఇఒ సునీత,అర్ డబ్లూయస్ ఎఇ షణ్ముఖ,మండలములో గల ఎంపిటిసిలు సర్పంచ్ లు ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయాలు, నేతల ఇళ్ళు పై వైసీపీ గూండాల దాడులు దారుణం

## భీమిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ఛార్జ్ కోరాడ రాజబాబు




భీమునిపట్నం : రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా పోలీసు వ్యవస్థ ఉందా టీడీపీ కార్యాలయాలు, నేతల ఇళ్ళు పై వైసీపీ గుండాల దాడులు దారుణమని భీమిలి నియోజకవర్గ టిడి పి ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు అన్నారు.స్థానిక చిన్న బజార్ లో ఉన్న టిడిపి కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యాలయాలు, నేతలపై వైసీపీ శ్రేణులు దాడులకు దిగడం పక్కా ప్రణాళికతో చేశారని,మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయం, వైజాగ్ లోని తెదేపా ప్రధాన కార్యాలయం, తెదేపా జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి ఇంటిపై వైకాపా నాయకులు, కార్యకర్తలు దాడులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు..రాష్ట్రంలో అసలు శాంతిభద్రతలు ఉన్నాయా.ప్రభుత్వం ఉందా.పోలీసు వ్యవస్థ ఉందా.అని ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం చేసే తప్పుల్ని ప్రతిపక్షం . విమర్శలు చేస్తే ఇటువంటి దాడులు చేయడం ఎంత వరకు సమంజసం మని అన్నారు. టిడిపి కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని. భయ పడాల్సిన అవసరం లేదని. మనకు మనమే రక్షణ గా ఉండాలని. మన ప్రాణాలు, ఆస్తుల్ని మనమే కాపాడుకోవాలని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూక రాజు మాట్లాడుతూ...

నారా చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడు కూడా ప్రతిపక్షాల నాయకుల ఇళ్ల పై దాడి గాని వారి కార్యాలయం లపై ఏనాడూ దాడి చేయలేదని అది ఒకసారి గుర్తుంచుకోవాలని జగన్మోహన్ రెడ్డి కి తెలియజేశారు. ప్రజాస్వామ్యం ఎటువైపు వెళ్తుందో తెలియడంలేదని ఇది ప్రజాస్వామ్యమా లేక రావణ రాజ్యమా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు డిఎఎన్ రాజు, మాజీ భీమిలి జెడ్పీ టీ సీ సరగడ అప్పారావు, కురుమిన లీలావతి, కోరాడ రమణ, కాసరపు. ఎల్లాజీ ,కనకల అప్పలనాయుడు, వియ్యపు పోతురాజు, డి.సిద్దార్థ వర్మ,,కె కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# వనదుర్గమ్మవారి ఆలయంలో ఘనంగా ప్రత్యంగిరా హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మ వారి ఆలయంలో బుధవారం ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు.దుష్ట శక్తులను రక్షించేది,శత్రువుల భాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హెూమాన్ని లోక శ్రేయస్సు కొరకు, సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హెూమం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హెూమాన్ని చేసారు.అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడశో పచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు.ఈ కార్యక్రమాలు అర్చ కులు చల్లపల్లి.ప్రసాద్ శర్మ,చిట్టెం. నగేష్,కూచిభట్ల .ప్రసాద్,మహేంద్రవాడ.జగదీష్ మరియు వేద పండితులు,వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన ఇంకెన్నాళ్లు

**- మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు    - వైసీపీ కార్యకర్తల తీరుపై టీడీపీ తమ్ముళ్లు మండిపాటు**





కె.కోటపాడు/దేవరాపల్లి : రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని మాడుగుల మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా తల పెట్టిన బందులో దేశం నాయకుల కార్యక్రత్తలు అభిమానుల భారీ ఎత్తున మండల కేంద్రం మూడు రోడ్ల కూడలిలో బంద్ నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు రొంగలి మహేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు రహదారులను దిగ్బంధం చేసి రాకపోకలు నిలుపుదల చేశారు.

బందులో పాల్గొన్న రామానాయుడు మాట్లాడుతూ, 2019ఎన్నికల్లో వై.సి.పి. అధికారంలో వస్తే ఏమి జరుగుతుందో అని భయ పడ్డామో అదే నేడు జరుగుతుందన్నారు. ఇటు వంటి రాక్షిస పాలన ఎన్నడు చూడలేదన్నారు. ప్రతి పక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీని ఎదుర్కోన లేక బౌతిక దాడులకు పాల్పడుతున్నారన్నారు. టిడి పి కార్యాలయం పై, నాయకులపై వైసిపి నాయకులు దాడి చేయడం అమానుషమని, వీటిని ప్రోత్సహిస్తున్న వైసిపి నాయకులు, మంత్రులు రాష్ట్ర ప్రజాదర్బార్లో ప్రజలు శిక్షిస్తారన్నారు. సామాన్యులకు శాంతిభద్రతలను విఘాతం కలిగేలా ఈ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గవిరెడ్డి రామానాయుడు తో పలువురు దేశం పార్టీ నాయకులు సర్పంచులను పోలీసులు అరెస్టు చేసి విడుదల చేశారు. నిరసన కార్యక్రమంలో నాయకులు దేవరాపల్లి మండల పార్టీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, జూరెడ్డి రాము, బోలెం బుల్లి దొర, డోకల నరసింహ మూర్తి, కే. కోటపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బంజరపు బ్రహ్మాజీ, ఎరుపు నాయుడు, హక్కు నాయుడు తదితరులు పాల్గొన్నారు.చోడవరం సి.ఐ.ఇలియిస్ అహ్మద్ ఆద్వర్యంలో దేవరాపల్లి, కె. కోటపాడు ఏ.కోడూరు.చోడవరం ఎస్ ఐ.ల ఆద్వర్యంలో ఎటువంటి అవాంఛన సంఘటనలు జరగ కుండా బందో బస్తు నిర్వహించారు.

# కిలపర్తి భాస్కరరావు తనయుడు అనారోగ్యంతో మృతి



అంతిమ యాత్రలో పాల్గొన్న అభిమానులు

దేవరాపల్లి : ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు తనయుడు కిలపర్తి అమిత్ (18) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందారు. మాజీ ఎంపీపీ, ప్రస్తుత ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కర్ రెండో తనయుడు అమిత్ పుట్టుకతోనే మానసిక వికలాంగుడు, అయినప్పటికీ ఆ తల్లిదండ్రులు విసుగు చెందకుండా తనయుడు కు మెరుగైన వైద్యం అందించడంతో పాటు ఆలనాపాలనా చూసేవారు. అమెరికా, ముంబై తదితర ప్రాంతాల్లో ఖరీదైన వైద్యం అందించారు. అయినప్పటికీ తన ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూనే ఉన్నారు. భాస్కర రావు రాజేశ్వరి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. మొదటి కుమారుడు విశాఖ లోని గీతం కాలేజీ లో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. రెండవ కుమారుడు అమిత్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచాడు. కిలపర్తి భాస్కరరావు తనయుడు మరణవార్త విన్న అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సంతాపం వెలిబుచ్చారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వరదపురెడ్డి సింహాచలంనాయుడు, జడ్పిటిసి కర్రీ సత్యం, వైసిపి మండల అధ్యక్షులు బూరె బాబురావు, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలిబాబు, లలితా నాయుడు, కె.వి.రమణ, ఎంపీటీసీ కృష్ణ మూర్తి, వాలేటి నాగరాజు తదితరులు కిలపర్తి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# పట్టాభి వ్యాఖ్యలకు వ్యతిరేకంగా పరవాడలో నిరసన





పరవాడ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై పట్టాభి అనుచిత వ్యాఖ్య లకు నిరసనగా పరవాడ మండల పార్టీ అధ్య క్షుడు బొద్దపు చిన్నారవు ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వ హించారు. ఈ నిరసనలో చంద్రబాబు డౌన్ డౌన్ అనే నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పమల శ్రీనువాసురావు, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు,వైస్ ఎంపిపి బంధం నాగేశ్వరావు, చీపురుపల్లి ఎంపిటిసీ బూం అప్పలరాజు, కన్నూరు ఎంపిటిసి గొల్లవెల్లి శ్రీనువాస్, పెందుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పైల అప్పల నాయుడు, వ్యవ సాయ కమిటి చైర్మన్ కోనరామారావు, పరవాడ ఉపసర్పంచ్ బండారు రామా రావు, అర్ ఇసియస్ మాజీ చైర్మన్ చల్లా కనకారావు, గొర్లివానిపాలెం ఎంపిటిసి గొర్లి ఎరుకునాయుడు, చీపురుపల్లీ కన్వీనర్ కూండ్రపు తాతాజీ,బొంది మసేను, సిర పురపు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకులు ఆందోళనలు



కొయ్యూరు : ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడానికి కూడా పరిమిషన్ కావాలా అని టీడీపీ నాయకులు, ఎస్టీసెల్ అధ్యక్షులు ఎంవివి.ప్రసాద్ అన్నారు. కేంద్ర టీడీపీ కార్యాలయాలపై వైసిపి కార్యకర్తలు, ఆరాచకం, రౌడీయిజం, దౌర్జన్యంగా భౌతికదాడి చేసినందుకు చంద్రబాబు పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల కేంద్రంలో భారీ ఎత్తున ధర్నా చేపట్టారు. ఆందో ళనకారులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా ప్రసాద్ మాట్లా డుతూ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలను, అన్యా యాన్ని ప్రశ్నించిన వారి నివాసాలపై వైసిపి పార్టీ తమ రౌడీలతో టిడిపి నాయకులు, పార్టీ కార్యాలయాలపై దాడులు ఒక ప్లాన్ ప్రకారమే చేయిస్తు న్నారని దుయ్య బట్టారు. ప్రభుత్వంతో చేతులు కలిపిన పోలీసులు చట్టబద్ధంగా నిరసన తెలుపుతున్న తమపై అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని దుయ్యబట్టారు. ప్రజలు వైసిపి ప్రప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు చూస్తున్నారని త్వరలోబుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు.

# అమర్‌నాథ్ నీ స్థాయి మర్చిపోకు

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్నాథ్ మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబుపై, వారి కుటుంబ సభ్యుల పై స్థాయి మరచి మాట్లాడడం సరికాదని మాజీ ఎమ్మెల్సీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్ అమర్‌ను హెచ్చరించారు. స్థానిక గవరపాలెం తెలుగు దేశం నాయకులు కొణతాల వెంకటరావు నివాసంలో బుధవారం సాయంత్రం జరిగిన విలేఖర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు. అమర్నాథ్! ముఖ్య మంత్రి జగన్‌పై తెలుగు దేశం కార్యకర్తలు తప్పుగా మాట్లాడి నందుకు చంద్రబాబు ఇంటికి వెళ్లి తంతాం అని అనడం నీ వయస్సుకు తగ్గ మాటలు కాదని నాగ జగదీష్ అన్నారు. తెలుగు దేశం పార్టీలో నీవు అక్షరాభ్యాసం చేసి నేడు వైసిపి ఫ్యాను గాలికి గెలిచావు. మంత్రి పదవి గురించి ఆశపడి సకల శాఖ మంత్రి సజ్జల మాటలు విని దిగజారి మాట్లాడుతున్నావు. జగన్ ను ఆనంద పరచడానికి నీవు అవాకులు చెవాకులు పేలితే ఇక్కడ ఎవరూ సహించే వారు లేరని జగదీష్ అన్నారు. అనకాపల్లిలో ఒక్క తెలుగు దేశం కార్యకర్త పై చేయి వేసి చూడండి, మా సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. 5 సంవత్సరాల పాలనలో చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమిటి అని అన్నావ్. అభివృద్ధి అంటే చంద్రబాబు తోనే మొదలు అది మర్చిపోయి మాట్లాడకు. మీ రెండున్నర సంవత్సరాలు పాలనలో రాజధాని మూడు ముక్కలు, రోడ్లన్నీ గుంతలులతో మీ అభివృద్ధి కనబడుతుందని నాగ జగదీష్ యద్దేవ చేశారు. మీతాత,తండ్రి మంచి నాయకులుగా అందరి మన్ననలు పొందారు. వారి అడుగు జాడల్లో నడవడానికి చూడు,అంతే గాని వ్యర్థ ప్రగల్బాలు ఉత్తర్ కుమారుడులా భీరాలు పలులకు. సంస్కారంతో మాట్లాడాలని అనకాపల్లి అభివృద్ధి గురించి టైము సమయం నిర్ణయిస్తే ప్రజా సమక్షంలో చర్చిద్దామని అమర్ కు నాగ జగదీష్ సవాల్ విసిరారు.

# రావణాపల్లి రిజర్వాయర్ సందర్శన



గొలుగొండ : గొలుగొండ మండ లం రావణాపల్లి రిజ ర్వాయర్‌ను జిల్లా టూరిజం మేనే జర్ బృందం సందర్శించింది. రావణాపల్లి రిజర్వా యర్‌లో బోటు షికారు ఏర్పాట్లు చేయుటకు ప్రతి పాదనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అన్నవం లో బంద్ ప్రశాంతం



అన్నవరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర బంద్ కై ఇచ్చిన పిలుపు మేరకు బుధ వారం అన్నవరం లో తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టణంలో వున్న బ్యాంకులను, పాఠశాలలను, కళాశాలలను ముసి వేయించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

రాష్ట్రంలో అరాచక రౌడీ పాలన జరుగు తుందని, తెలుగుదేశం పార్టీ కార్యాల యాలపై దాడి అత్యంత హేయ మైన చర్య అని,రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక పాలన కొనసాగుతుందని,ఇది రాష్ట్ర ప్రజలకు శాపంగా మారిందని, రాష్ట్రంలో తుగ్లక్ పాలన కొనసాగుతుందని విమర్శించారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ కాకినాడ పార్లమెంట్ కార్యదర్శి సరమర్ల. మధుబాబు,బండారు.సురేష్, రాయి.శ్రీనివాస్, అమలాపురం. సత్తిబాబు,కడుపుకట్ల.కృష్ణ, కోళ్ల.సురేష్, పసుపులేటి గంగాధర్,సిద్దా.బాబురావు, పండుగ. శ్రీను,బత్తుల.కిరణ్, ఎలక.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయాలు, నేతలపై వైసీపీ శ్రేణులు దాడులకు దిగడం పక్కా ప్రణాళికతో చేశారు

## టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



భీమునిపట్నం : టిడిపి కార్యాలయాలు ,నేతల ఇళ్లపై దాడులకు నిరసన కు టిడిపి అదినేత చంద్రబాబు నాయుడు పిలుపు పై బుదవారం భీమిలి తగరపువలస లో భీమిలి నియోజక వర్గ టిడిపి ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు, ఆధ్వర్యంలో టిడిపి నాయుకులు కార్యకర్తలు నిరసన చేపట్టారు. తగరపువలస తాతా థియేటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించి నాయకులు రోడ్డు పై బైఠా యించి రోడ్ల పై వై సి పి కి వ్యతి రేఖంగా నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.బంద్ నిర్వహించి బస్సులు ఇతర వాహనాలను అడ్డు కున్నారు. పోలీసు లు జోక్యం చేసుకొని కోరాడ రాజబాబు తో పాటు 2వ డివిజన్ కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి, ఇతర నాయుకు లను, కార్య కర్తల్ని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్ కి తరలించారు. మంగళవారం రాత్రి పన్నెండు గంటలకు రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, రూరల్ మండల. టీడీపీ అధ్యక్షుడు డిఎవన్ రాజు,ఇతర నేతలను అరెస్ట్ చేశారు.

# రాష్ట్రంలో టీడీపీ బరితెగించి ప్రవర్తిస్తోంది

## కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్



మాట్లాడుతున్న ఎంపీపీ బడుగు రమేష్


కొయ్యూరు : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బరితెగించి ప్రవర్తిస్తోందని కొయ్యూరు ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటీసీ వార నూకరాజు, వైస్ ఎంపిపి అప్పన వెంకటరమణ, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు జల్లి బాబులులు అన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ తెదేపా నాయకులు అచ్చోచ్చిన ఆంబోతుల్లా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. పచ్చ చొక్కా వేసుకున్న పట్టాభి అనే దున్నపోతు బరితెగించి రంకెలు వేస్తోందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రిని చెప్పడానికి వీలు లేని భాషలో మాట్లాడటం తీవ్రంగా ఖండిస్తున్నామని, పోలీసులు చట్టప్రకారం పనిచేస్తే ముఖ్యమంత్రిని కించపరిచలేలా ఎల్లో బైసన్ పట్టాభిని వైఎస్ అభిమానూలు బట్టలూడదీసి కొట్టడం ఖాయ మన్నారు. ప్రజాభిమానం ఉన్న మా ముఖ్యమంత్రిని అవమాన కరంగా మాట్లాడితే సహించేది లేదన్నారు. రాష్ట్రంలో చట్ట ప్రకారం పోలీసులు నక్కలకు నోటీసులిస్తే కుక్కలు మోరుగుతున్నాయన్నారు. హద్దులు దాటి పెట్రేగి పోతున్న పుచ్చికుక్కలకు చెప్పు దెబ్బలు తప్పవన్నారు. ముఖ్యమంత్రిని, ప్రధాన సలహాదారు సజ్జలపై అహంకార పూరిత వ్యాఖ్యలు చేసిన తెదేపా పట్టాభిపై పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేయాలన్నారు. న్యాయస్థానాలు సైతం తెలుగుదేశం బరితెగింపు వైఖరికి బ్రేకులు వేయాల్సిన అవసరం ఉందన్నారు.

చంద్రబాబు చెంచాలకు రోజులుందగ్గరలడ్డాయన్నారు. పట్టాభి దూకుడుకు చంద్రబాబు అడ్డుకట్ట వేయకపోతే.. తెదేపా నాయకులు ఎవరూ రోడ్లపై తిరగనివ్వమని, చంద్రబాబు శిఖండి రాజకీయం చేస్తూ, పెంపుడు కుక్కలతో ఇష్టం వచ్చినట్టు మొరిగిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపి టిసిలు, మండల నాయకులు కొప్పు రాజులమ్మ, గాడి అచ్చిరాజు, కాళ్ళ వనుంబాబు, రేగటి ముసిలి నాయుడు, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆశ్లీల నృత్యాలు చేస్తున్న ముగ్గురిపై కేసు

మాకవరపాలెం : తూటిపాలలో అశ్లీల నృత్యాలు చేస్తున్న ముగ్గురు యువతులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణారావు తెలిపారు. గ్రామంలో దుర్గాదేవి విగ్రహం ఊరేగింపులో భాగంగా అశ్లీల నృత్యాలు జరుగుతున్నట్టు సమాచారం అందటంతో దాడులు జరిపామన్నారు. అనంతరం ముగ్గురు యువతులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

# రాష్ట్రంలో ఫ్యాక్షనిజం నడుస్తుంది



అనకాపల్లి : రాష్ట్రములో జగన్ రెడ్డి నేతృత్వంలో ఫ్యాక్షనిజం నడుస్తుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విమర్శించారు. తమకు వ్యతిరేకంగా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించిన జగన్ రెడ్డి అండ్ గ్యాంగ్ తట్టుకోలేకపోతున్నారని ప్రజాస్వామ్యంలో మాట్లాడే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని రాజ్యాంగం నిర్దేశించిన హక్కులను వినియోగించుకునే హక్కు చట్ట ప్రకారంగా ఉందని దానికి వ్యతిరేకంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల నుండి ప్రధాన ప్రతిపక్షం పై అరాచకాలు దౌర్జన్యం గుండాయిజం తో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆస్తులను ధ్వంసం చేయడం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సజ్జల రామకృష్ణ రెడ్డి నేతృత్వంలో వైసీపీ కార్యకర్తలను రెచ్చ గొట్టి ప్రతీకార చర్యలకు పోలీసుల సహకారంతో చేస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని వెంకటరావు తెలిపారు. ప్రజలు యువకుడిని ఒక్కసారి అవకాశం ఇస్తే రాష్ట్రంలో అన్ని వర్గాలకు ఇష్టం వచ్చినట్టు హామీలిచ్చి ఏ ఒక్కటి నెరవేరకపోవడంతో ఈరోజు అన్ని వర్గాలవారు పోరాటం దిశగా వస్తున్న విషయం జగన్ రెడ్డి తెలుసుకోకపోవడం అతని అహంకారానికి నిదర్శనమని విమర్శలో విషయం ఉంటే సర్ది కోవాల్సిన ప్రభుత్వం తప్పటడుగులు వేస్తూ కోర్టులకు వెళ్లే దిశగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని దీని మూలంగా కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని వెంకటరావు అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ప్రభుత్వ ఆస్తులను అయితే అమ్మి వేయడం లేకపోతే తనఖా పెట్టడం జరుగుతున్న విషయం అన్ని రాజకీయ పార్టీలు విమర్శలు చేస్తున్నా ప్రభుత్వంలో స్పందన లేదని అనకాపల్లి వైసిపి నాయకులు బెదిరింపులకు భయపడేది లేదని ధీటుగా ఎదుర్కొంటామని, వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో అనేక ఉద్యమాలు కి దారితీస్తుందని వెంకటరావు తెలిపారు

# క్రీడాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది






ఇచ్చి ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండాలన్నారు. అందరం కలసి క్రీడలను అభివృద్ధి చేసుకుందామన్నారు.

మరో ముఖ్య అతిథి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీకాకుళంలో మొట్ట మొదటి సారిగా అంతర్ జిల్లా సియం కప్ టోర్నమెంట్ ను ప్రారంభించటం జరిగిందన్నారు. అందులో వాలీబాల్, ఖోఖో మరియు అథ్లెటిక్స్ క్రీడలకు సంబంధించి 10 నియోజకవర్గాల నుండి 804 మంది క్రీడాకారులు (స్త్రీ మరియు పురుషులు) పాల్గొనడం జరిగిందని వెల్లడించారు. గత సంవత్సరం సియం కప్ క్రింద 13 జిల్లాలలోను 13 విభాగాలలో సియం కప్ నిర్వహించినట్లు చెప్పారు. ఈయేడాది కూడా నియోజక వర్గాల నుండి రాష్ట్ర స్థాయి వరకు సియం కప్ నిర్వహించాలని ప్రతిపాదించడమైనదని, మొట్ట మొదటి సారిగా శ్రీకాకుళంలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాల నుండి వైయస్ఆర్ క్రీడా ప్రోత్సాహాల కింద 7 కోట్ల 04 లక్షల రూపాయలు నగదు బహుమతులు విడుదల చేసినట్లు చెప్పారు. గ్రామ సచివాలయ ఉద్యోగాల నుండి ఎంతో మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటా క్రింద మొట్ట మొదటి సారిగా 13 జిల్లాలలోను 2500 ఉద్యోగాలు ఇవ్వటం జరిగిందన్నారు. ఇటీవల టోక్యో ఒలింపిక్స్ లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కుమారి పి.వి సింధు, హాకీ క్రీడాకారిణి కుమారి ఈ రజని మరియు బ్యాడ్మింటన్ క్రీడాకారుడు శ్రీ సాత్విక్ సాయిరాజ్ లకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున నగదు బహుమతి అందజేసిట్లు చెప్పారు. అలాగే రజత పతకం సాధించినందుకు సింధుకి 30 లక్షలు నగదు బహుమతితో పాటు సింధుకి విశాఖపట్నంలో బ్యాడ్మింటన్ అకాడమీ ఏర్పాటు కోసం 2 ఎకరాల భూమి ఇవ్వటం జరిగిందన్నారు. హాకీ క్రీడాకారిణి కుమారి ఈ. రజనికి 92.50 (25 లక్షలు పాల్గొన్నందుకు, పెండింగ్ లో ఉన్న ఇన్సెంటివ్స్ 67.50 లక్షులు) అందజేసనట్లు వెల్లడించారు. మరిన్ని క్రీడా విధానాలను తీసుకురావాలని ముఖ్యమంత్రి కోరిక మేరకు మరింత మంది క్రీడా కారులకు ఉపయోగపడే విధముగా క్రీడా పాలసీ తయారు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. నాడు-నేడు కార్యక్రమంలో పాఠశాలు అత్యున్నతంగా తీర్చి దిద్దడమైనదని, ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో పిల్లలు చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని పేర్కొన్నారు.

యువతకు విద్యతో పాటు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి ఆలోచనలో ఉన్నారన్నారు. ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పాఠశాలల్లో క్రీడలు ఒక భాగంగా చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. క్రీడలు వలన శరీర ధారుడ్యం పెరుగుతుందని, దేశ భక్తి ఉంటుందని వివరించారు. రాబోయే తరానికి వారసత్వంగా క్రీడలను అందించాలన్నారు. క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు రాబోయే రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలన్నారు. కోడి రామ్మూర్తి స్టేడియంను పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

రాజాం శాసన సభ్యులు కంబాల జోగులు మాట్లాడుతూ క్రీడల కోటాలో అన్ని శాఖలలో క్రీడాకారులు ఉన్నారని చెప్పారు. బాగా చదువుకొని క్రీడల పట్ల ఆసక్తి చూపాలన్నారు. యువతకు స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. శాప్ వైస్ చైర్మన్ మరియు ఎండి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ కారణంగా క్రీడలు కొంత కాలంగా దూరంగా ఉన్నట్లు వెల్లడించారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ క్రీడల్లో జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని క్రీడాకారులను మరింత బలోపేతం చేయాలని క్రీడల మంత్రిని కోరారు. బాక్సింగ్ లో జిల్లాలో మంచి ప్రతిభావంతులు ఉన్నట్లు వివరించారు. వారిని ప్రోత్సహించాలని కోరారు. ఎస్పీ అమిత్ బర్ధార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని నింపాలన్నారు.

అంతకు ముందు ఫైనల్ లలో పాల్గొంటున్న వాలీబాల్ క్రీడాకారులను పరిచయ కార్యక్రమంలో పాల్గొని గేమ్స్ ను తిలకించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. శ్రీరాములు నాయుడు, శాప్ రాష్ట్ర కో ఆర్డినేటర్ లోపింటి దేవానందం, సెట్ శ్రీ సిఇఓ ప్రభాకరరావు, జిల్లా ఉపాధి శాఖ మంత్రి శ్రీనివాసరావు, క్రీడల సంఘ కార్యదర్శి పెంకి సుందరరావు, తదితరులు పాల్గొన్నారు. విన్నర్స్, రన్నర్స్ లకు బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనపరచిన క్రీడా కారులకు క్యాష్ ప్రైజ్ అందజేశారు.





## చింతలపూడి ఎంపీటీసీని పరామర్శించిన ఎంపీపీ

కొయ్యూరు : కొయ్యూరు మండలం చింతలపూడి ఎంపిటిసి పొడుగు రత్నం డెంగ్యూ జ్వరంకు గురికావడంతో కొయ్యూరు ఆసుపత్రి వద్ద చికిత్స పొందుతున్న ఆమెను బుధవారం కొయ్యూరు ఎంపిపి రమేష్, వైస్ ఎంపిపి వెంకట రమణ, కొప్పు రాజులమ్మ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గాడి అచ్చిరాజు, రేగటి ముడిలి నాయుడు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాల్మీకి రామాయణం ప్రపంచానికే ఆదర్శం

### -రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్-

శ్రీకాకుళం : శ్రీరాముని చరితను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని అందించిన మహర్షి వాల్మీకి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపులు శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. వాల్మీకి రచించిన రామాయణం నేడు యావత్ ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ తో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతిని పురష్కరించుకొని వారి జీవిత చరిత్రను ఒకసారి స్మరించుకోవలసిన తరుణమిది అని పేర్కొన్నారు. వాల్మీకి పూర్వాశ్రమ జీవితం గురించి రామాయణంలోని ఉత్తరకాండలో వివరించబడిందని అన్నారు. ఆ కథనం ప్రకారం వాల్మీకి బందిపోటుగా బాటసారుల నుండి సొత్తును దోచుకొని జీవితం సాగించేవాడని తెలిపారు. ఒకనాడు నారద మహర్షిని కూడా దోచుకోబోగా నారదడు ఈ దోపిడి ద్వారా వచ్చిన పాపాన్ని నీ కుటుంబం పంచుకుంటుందా అని అడిగాడని, దానికి భార్య నిరాకరించడంతో ఆత్మసాక్ష్యాత్కారం పొంది నారదుడిని క్షమాపణ కోరి జీవిత సత్యాన్ని గ్రహిస్తాడు అని ఉపముఖ్యమంత్రి గుర్తుచేసారు. నారదుని రామ మంత్ర ఉపదేశంతో వాల్మీకి ఉన్నచోటనే తపస్సమాధిలోకి వెళ్లాడని, వల్మీకం నుండి ఉద్భవించినందున వాల్మీకి అయ్యాడని ఉపముఖ్యమంత్రి వివరించారు. అటువంటి మహర్షుల జీవిత చరిత్రలు మనందరికి నేడు ఆదర్శమని, తాను రచించిన రామాయణం యావత్ ప్రపంచానికే ఆదర్శప్రాయమని ఉపముఖ్యమంత్రి స్పష్టం చేసారు. శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించుకోవడం, ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఆయన రచించిన రామాయణం దేశానికే కాకుండా ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు.

ప్రపంచంలోని కొన్ని దేశాలు రామాయణాన్ని వారి బాషలోకి అనువదించుకొని మరీ చదువుతున్నారని, రామయణంలోని ప్రతి ఘట్టం మనందరకీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తండ్రి మాటకోసం రాజ్యాధికారాన్నే వదలిన తనయుడుగా రాముడు, అన్నకోసం సర్వభోగాలను వదలిన తమ్ముడుగా లక్ష్మణుడు, భర్తతోనే తన జీవితమంటూ అడవులకు సైతం వెళ్లిన సతీమణీగా సీత ఇలా అన్ని పాత్రలు మనకు ఆదర్శంగా ఉంటాయని, అందుకే ప్రతీ ఒక్కరూ రామాయణాన్ని పవిత్ర గ్రంథంగా పూజిస్తారని గుర్తుచేసారు. అటువంటి రామాయణాన్ని అందించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందని సభాపతి తెలిపారు.

12 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేసిన ఉపముఖ్యమంత్రి, శాసనసభాపతి

జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తూ మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలలోని 12 మందికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్ కారుణ్య నియామక పత్రాలను అందజేసారు. కారుణ్య నియామక కమిటీ నిర్ణయం మేరకు 12 మందికి కారుణ్య నియామకాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఎల్లవేళల తోడుగా ఉంటుందని, అందులో భాగంగానే నేడు కారుణ్య నియామక పత్రాలను అందిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి, సభాపతి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి డా. కిల్లి కృపారాణి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి పిరియా విజయ, కళింగకోమటి కార్పొరేషన్ అధ్యక్షులు అంధవరపు సూరిబాబు, కాపు కార్పొరేషన్ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, మాజీ పురపాలక సంఘ అధ్యక్షురాలు మెంటాడ వెంకట పద్మావతి, జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్, సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములునాయుడు, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, బి.సి.సంక్షేమ శాఖాధికారి జి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభి మాట్లాడింది తప్పని చంద్రబాబు చెప్పాలి: అంబటి



తాడేపల్లి: టీడీపీ నేత పట్టాభి చేసిన వ్యాఖ్యలను, మాట్లాడిన భాషను చంద్రబాబు నాయుడు సమర్థిస్తున్నారా? అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు ప్రశ్నించారు. రాష్ట్ర డీజీపీని పాలేరు అంటూ వ్యాఖ్యలు చేస్తారా అంటూ మండిపడ్డారు. టీడీపీ హయాంలోనూ డీజీపీ పనిచేశారని, ఒక ఐపీఎస్ అధికారిని ఇలా మాట్లాడటం హేయమన్నారు. ప్రజల సింపతి కోసం ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని, వైఎస్సార్సీపీపై బురదజల్లే ప్రయత్నం టీడీపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు.

టీడీపీ పార్టీ పని అయిపోయిందని, ప్రతిపక్ష పార్టీ ఎన్ని కొంగ జపాలు చేసిన ప్రజలు నమ్మరని అన్నారు. గతంలో ఎన్ని కుట్రలు, హత్యలు చేయించారో ప్రజలకు తెలుసన్నారు. పట్టాభి మాట్లాడింది తప్పు అని చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులను తక్కువ చేసి మాట్లాడితే ఎవరూ ఊరుకోరని హెచ్చరించారు. వైఎస్సార్సీపీ, ముఖ్యమంత్రిని తిట్టడం తప్పని చెప్పి నిరాహార దీక్షకు కూర్చోవాలన్నారు. పట్టాభి వ్యాఖ్యలపై చట్టప్రకారం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

## వైస్ ఎంపిపి బిఎన్అర్ కు అభినందనలు వెల్లువ

### రావాడ సచివాలయంలో పూలదండలుతో ఘన సత్కారం



పరవాడ : రావాడ ఎంపిటిసిగా గెలిపొంది వైస్ ఎంపిపిగా పదవిపొందిన బంధం నాగేశ్వరావుకు బుధవారం అరుదైన గౌరవం లభించింది.వైస్ ఎంపిపిగా బంధం నాగేశ్వరావు బుధవారం మొట్ట మొదటిసారిగా రావాడ సచివా లయంలో అడుగుపెట్టిన అయనకు పంచాయితీ కార్యదర్శి లక్ష్మణ్ రావు అద్యక్షతన సర్పంచ్ మోటూరు సన్యాశినాయుడు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేసారు. అనంతరము అయనకు మండల వ్యవసాయ కమిటి చైర్మన్ కోనరామారావు,మాజు ఎంపిటిసి కావలి రాజు, గ్రామ వైసిపి అద్యక్షులు కావలి వాసు తథితర్లు పుష్పగుచ్చం అంబజేసి దుశాలువాతో సత్కరించారు. అనంతరము పలువురు వక్తలు మాట్లడుతూ 1995మాజీ శాసనసభ్యులు పైల అప్పలనాయుడు సతీమణి పైల జయలక్ష్మి ఎంపిపిగా ఉన్నప్పుడు వైస్ ఎంపిపిగా రావాడకు చెందిన క్రీ''శే''కావలి రామస్వామినాయుడుకు వైస్ ఎంపిపి పీఠం వరించగా నేడు ఎంపిపిగా అదేకుటుంబానికి చెందిన పైల వెంకటపద్మలక్ష్మి శ్రీనువాస్ నువరించగా వైస్ ఎంపిపిగా రావాడకు చెందిన బందం నాగేశ్వరావును వైస్ ఎంపిపి పీఠం వరించడం గర్వించదగ్గ విషయమనీ అన్నారు. బిఎన్ అర్ కుపలువురు వైసిపి నాయకులు అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మరిసరామారావు, తోట పవన్ , వార్డు మెంబర్లు మోటూరు హరిబాబు,మొల్లీ వెంకట్, రాజు తథితర్లు పాల్గొన్నారు.

# రోహిత్ మెరుపులు.. ఆసీస్‌పై టీమిండియా ఘన విజయం



టి20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయాన్ని అందుకుంది. 153 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 13 బంతులు మిగిలిఉండగానే చేధించింది. ఓపెనర్ రోహిత్ శర్మ(60 పరుగులు రిటైర్డ్‌హర్ట్) అర్థశతకంతో రాణించగా.. సూర్యకుమార్ యాదవ్ 38, కేఎల్ రాహుల్ 39 పరుగులతో రాణించారు. ఇక చివర్లో హార్దిక్ పాండ్యా సిక్స్ కొట్టి మ్యాచ్‌ను తన స్టైల్లో ముగించాడు.

అంతకముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్ 57 పరుగుల క్లాస్ ఇన్నింగ్స్‌తో మెరవగా.. ఆఖర్లో స్టోయినిస్ 25 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 41 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అంతకముందు మ్యాక్స్‌వెల్ 37 పరుగులతో రాణించాడు. టీమిండియా బౌలర్లలో అశ్విన్ 2, రాహుల్ చహర్, భువనేశ్వర్ కుమార్, జడేజా తలా ఒక వికెట్ తీశారు. ఇక పాకిస్తాన్‌తో అక్టోబర్ 24న జరగనున్న తొలి మ్యాచ్‌కు టీమిండియాకు మంచి ప్రాక్టీస్ లభించినట్లయింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయాలు అందుకున్న టీమిండియా పాక్‌తో మ్యాచ్‌కు ముందు మంచి ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకుంది.

హార్దిక్ పాండ్యాకు బ్యాటింగ్ అవకాశం ఇచ్చేందుకు కెప్టెన్ రోహిత్ శర్మ 60 పరుగుల వద్ద రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. ప్రస్తుతం టీమిండియా 16 ఓవర్లలో వికెట్ నష్టానికి 134 పరుగులు చేసింది. సూర్యకుమార్ 32, హార్దిక్ 2 పరుగులతో ఆడుతున్నారు.

తొలి వికెట్ కోల్పోయిన టీమిండియా.. 13 ఓవర్లలో 101/1

ఆస్ట్రేలియాతో జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో 68 పరుగుల వద్ద టీమిండియా తొలి వికెట్ కోల్పోయింది. 39 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ ఆస్టన్ అగర్ బౌలింగ్‌లో వార్నర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ప్రస్తుతం 13 ఓవర్లు ముగిసేసరికి వికెట్ నష్టానికి 101 పరుగులు చేసింది. రోహిత్ 47, సూర్యకుమార్ యాదవ్ 13 పరుగులతో ఆడుతున్నారు.

దాటిగా ఆడుతున్న ఓపెనర్లు.. టీమిండియా 67/0

టీమిండియా ఓపెనర్లు రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్‌లు దాటిగా ఆడుతున్నారు. 9 ఓవర్లు ముగిసేసరికి వికెట్ నష్టపోకుండా 62 పరుగులు చేసింది. రాహుల్ 39, రోహిత్ 27 క్రీజులో ఉన్నారు. 153 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా ఆసీస్ బౌలర్లకు ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా బ్యాటింగ్ కొనసాగిస్తుంది.

టీమిండియా టార్గెట్ 153.. 6 ఓవర్లలో 42/0

153 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 6 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 42 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 20, కేఎల్ రాహుల్ 21 పరుగులతో ఆడుతున్నారు. అంతకముందు ఆస్ట్రేలియా 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది.

స్టోయినిస్ మెరుపులు.. టీమిండియా టార్గెట్ 153

టి20 ప్రపంచకప్‌లో టీమిండియాతో జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది. స్టీవ్ స్మిత్ 57 పరుగుల క్లాస్ ఇన్నింగ్స్‌తో మెరవగా.. ఆఖర్లో స్టోయినిస్ 25 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 41 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అంతకముందు మ్యాక్స్‌వెల్ 37 పరుగులతో రాణించాడు. టీమిండియా బౌలర్లలో అశ్విన్ 2, రాహుల్ చహర్, భువనేశ్వర్ కుమార్, జడేజా తలా ఒక వికెట్ తీశారు.

మ్యాక్స్‌వెల్ ఔట్.. ఆస్ట్రేలియా 73/4

దాటిగా ఆడుతున్న గ్లెన్ మ్యాక్స్‌వెల్(37) రాహుల్ చహర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. దీంతో ఆస్ట్రేలియా 72 పరుగుల వద్ద ఐదో వికెట్‌ను కోల్పోయింది. ప్రస్తుతం 12 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 73 పరుగులు చేసింది.

10 ఓవర్లలో ఆస్ట్రేలియా 57/3

టీమిండియాతో జరుగుతున్న వార్మప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 10 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 57 పరుగులు చేసింది. గ్లెన్ మ్యాక్స్‌వెల్ 23, స్టీవ్ స్మిత్ 22 పరుగులతో ఆడుతున్నారు. అంతకముందు ఆరంభంలో స్పిన్నర్ అశ్విన్ టాపార్డర్‌ను కకావికలం చేశాడు. ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో వరుస బంతుల్లో వార్నర్, మార్ష్‌ను పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత జడేజా ఫించ్‌ను ఔట్ చేయడంతో ఆస్ట్రేలియా 11 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత మ్యాక్సీ, స్మిత్‌లు కలిసి నాలుగో వికెట్‌కు 46 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు.




## చంద్రబాబు ఏజెంట్ పవన్ కళ్యాణ్

ప్రజారంజకమైన పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించేందుకు తావులేకుండా బడుగు బలహీన వర్గాల వారికి నవరత్నాల సంక్షేమంతో రాష్ట్రాన్ని సుభిక్షం చేసి పరిపాలన చేస్తున్న సి.యం. జగన్ పైన, వైకాపా పార్టీ పెద్దల పై టిడిపి నాయకులు ఎదురు దాడులకు దిగడం సరికాదన్నారు. మంగళవారం నాడు టిడిపి కార్యాలయాలపై జరిగిన దాడులు అవాస్తవమని ప్రజల్లో పబ్లిసిటీ కోసమే టిడిపి నాయకులే దాడులకు దిగుతున్నారు. టిడిపి నాయకులు చేస్తున్న దాడులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హుటాహుటిన స్పందించి మరింతగా ప్రజలను రెచ్చగొట్టే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. గతంలో కత్తి మహేష్ పై పవన్ అభిమానులు చేసిన దాడిని మర్చిపోయారా?. ఇటీవల పోసాని కృష్ణమురళి పై చంపుతామని బెదిరింపులకు పాల్పడిన విషయాన్ని పవన్ కళ్యాణ్ మీరు మర్చిపోయారా? కనీసం మీ అభిమానులను సమన్వయం చేయలేని పవన్‌కళ్యాణ్ వీలైతే ప్రభుత్వానికి సహకరించండి అంతేగాని అల్లర్లు సృష్టించి రాష్ట్రంలో అభివృద్ధికి ఆటంకం కలించకండి.

గ్రేటర్ విశాఖ 14 వ వార్డు కార్పొరేటర్
- కరారి అనిల్ కుమార్ రాజు

# ప్రజా సంక్షేమ పాలనపైనా దాడులు ?

- రాష్ట్రంలో ప్రతిపక్షాలు పూర్తిగా విఫలం
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే ప్రభుత్వంపై అవాకులు చవాకులు
- పబ్లిసిటీ కోసం ప్రతిపక్షాలు చేస్తున్న ఆగడాలు సహించం

**టీడీపీ నాయకులు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కె.కె.రాజు అధ్వర్యంలో నిరసన ర్యాలీ**





విశాఖపట్నం : దేశం గర్వించే విధంగా ఆంధ్రప్రదేశ్ లో సీఎం జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని రాష్ట్ర పర్యటకశాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన మరియు వైకాపా ప్రభుత్వం పైన తెలుగుదేశం పార్టీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త , నెడ్క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి వర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో కలసి తాటిచెట్లపాలెం జాతీయ రహదారిపై ఈరోజు నిరసన ర్యాలీ చేపట్టారు,ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందిస్తూ అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీసే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారికి నోటికి వచ్చేటట్టు ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. ఎందుకంటే 2014 నుండి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి గా పని చేసిన ఈ చంద్రబాబు దోచుకున్న సొమ్ము ను హైదరాబాదులో పెట్టి అక్కడ ఆస్తులు విలువ పెంచుకునేందుకు మన రాష్ట్ర ఇమేజ్ ని దెబ్బతీసేందుకు ఇలా శాంతిభద్రతలకు విగుతం కలిగించే విధంగా వారు, వారి పార్టీ నాయకులు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై టిడిపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను మేము ఖండిస్తున్నామని వారు బేషరతుగా గా వచ్చి ముఖ్యమంత్రి కి క్షమాపణ చెప్పాలని లేదంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కరారి అనిల్ కుమార్ రాజు, శశికళ, కామేశ్వరి, పద్మారెడ్డి, గోవింద్, లీలావతి, హనోక్,ఉషశ్రీ, కో ఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, వార్డు ఇన్చార్జులు, మరియు ఇతర కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




సీఎం జగన్మోహన్ రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి అక్కసుతో టీడీపీ నేత పట్టాభి చేసిన అనుచిత వ్యాఖ్యలు దారుణమని, చంద్రబాబు ఆదేశాలమేరకే పట్టాభి బూతులు తిడుతూ రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలకు అవరోధం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు . జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఇప్పట్లో అధికారంలోకి రావడం కష్టమనే విషయం తేటతెల్లమవడంతో తెలుగుదేశం నాయకులు అక్కసు తో చేసే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. అత్యంత ప్రజాదరణతో అధికారంలోకి వచ్చి,కరోనా క్లిష్ట సమయంలో కూడా అందరికీ మేలుచేసిన వ్యక్తి జగన్ అని, అటువంటి వ్యక్తిపై ప్రేలాపనలు చేస్తే ఊరుకోము. శాంతియుతరాష్ట్రంగా పేరొందిన రాష్ట్రంలో అలజడి రేపి, హింసను ప్రేరేపించేలా పన్నాగం పన్నుతున్నారు. తద్వారా రాజకీయ లబ్ధిపొందేందుకు ప్రయత్నిస్తున్నారని, రాష్టంలో శాంతిభద్రతలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న తెలుగుదేశం నాయకుల వైఖరిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలి..

- వై ఎస్ ఆర్ సీపీ మహిళా నాయకులు పేడాడ రమణి కుమారి

# నేడు, రేపు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జనాగ్రహ దీక్షలు



అమరావతి: రేపు, ఎల్లుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనాగ్రహ దీక్షలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. టీడీపీ బూతుల వ్యాఖ్యలకు నిరసనగా నియోజకవర్గ స్థాయిలో రెండు రోజుల పాటు నిరసనలు చేయనున్నట్లు తెలిపారు. బూతు వ్యాఖ్యలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలనే డిమాండ్‌తో ఈ జనాగ్రహ దీక్షలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కాగా చంద్రబాబు, పట్టాభి అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఏపీ వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఆందోళనలు జరుపుతున్న విషయం తెలిసిందే.

## మహిళలను లక్షాధికారులగా చేయడమే జగనన్న లక్ష్యం

- నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి




విశాఖపట్నం : ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతీ మహిళను లక్షాధికారులుగా చేయడమే జగనన్న లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అన్నారు. బుధవారం ఆమె మూడవ జోన్ 23వ వార్డు పరిధిలోని చైతన్య నగర్ లో 101 స్వయం సహాయక సంఘాలలోని 1070 మంది లబ్ధిదారులకు 2వ విడత "వైఎస్ఆర్ ఆసరా" పథకం ద్వారా రూ.43,25,510/- లను అందజేశారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా అక్కా, చెల్లెమ్మల అభివృద్ధే ధ్యేయంగా, వారిని లక్షాధికారులుగా చేయడమే జగనన్న ముందు ఉన్న సంకల్పం అని అన్నారు. పాదయాత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకే ఆసరా పథకం ద్వారా మహిళని ఆదుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి, విఎంఆర్డిఎ చైర్మన్ అక్రమాని విజయనిర్మల, జివిఎంసి సచివాలయాల చైర్మన్ సత్య రెడ్డి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, జివిఎంసి యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## పట్టాభి వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం : సుచరిత



గుంటూరు: టీడీపీ నేత పట్టాభి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత అన్నారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సీఎం జగన్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. కోవిడ్ సమయంలో సీఎం తీసుకున్న నిర్ణయాలకు ప్రశంసలు వచ్చాయన్నారు. కుట్ర ప్రకారం ముఖ్యమంత్రిని టీడీపీ నేతలు దూషిస్తున్నారన్నారు. "డ్రగ్స్ విషయంలో టీడీపీ ఆరోపణలు పూర్తిగా నిరాధారం. అసత్యాలను వండివార్చి టీడీపీ నేతలు ప్రకటనలు చేస్తున్నారు. వారు విజ్ఞత లేకుండా మాట్లాడుతున్నారు. గంజాయి, డ్రగ్స్‌పై మా ప్రభుత్వం ఉక్కుపాదం మోపిందని" మంత్రి సుచరిత అన్నారు. "టీడీపీ నేత నక్కా ఆనందబాబు తప్పుడు ప్రకటనలపై నోటీసులిచ్చాం. పదేపదే బురద జల్లి రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారు. తప్పుడు ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. విధానపరంగా ప్రశ్నించకుండా.. కుట్రలు చేస్తున్నారు. పట్టాభి వ్యాఖ్యలను సభ్య సమాజం హర్షించదు. చంద్రబాబు ఫిర్యాదుపై డీజీపీ స్పందించలేదనడం అవాస్తవం. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని" హోంమంత్రి సుచరిత హెచ్చరించారు.

## పట్టాభి మాట్లాడింది.. దారుణమైన భాష : ఏపీ డీజీపీ

విజయవాడ: నిన్న టీడీపీ నేత పట్టాభి మాట్లాడింది.. చాలా దారుణ భాష అని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నవారిపై దుర్భాషలాడటం సరికాదన్నారు. "పట్టాభి వ్యాఖ్యల తర్వాత ఆందోళనలు ప్రారంభమయ్యాయి. ఒక పార్టీ కార్యాలయంలో కూర్చుని ఇంత దారుణంగా మాట్లాడటం సరికాదు. ఇలాంటి భాషను సమాజంలో ఎవరూ అంగీకరించరు. పట్టాభి మాట్లాడిన భాష గతంలో ఎన్నడూ వినలేదు. రాజకీయ పార్టీలకు బాధ్యత ఉండాలని డీజీపీ హితవు పలికారు. నిన్న పట్టాభి చేసిన వ్యాఖ్యలు అన్ని పరిధులు దాటాయి. ఒక్కసారి కాదు.. పదేపదే పట్టాభి దూషణలు చేశాడు. పట్టాభి వ్యాఖ్యలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తాం. గత కొన్ని రోజులుగా చేసిన వ్యాఖ్యలను పరిశీలిస్తాం. దీని వెనుక ఎలాంటి కుట్ర ఉన్నా దర్యాప్తులో బయటపెడతాం. నిన్న సాయంత్రం 5.03 నిమిషాలకు వాట్సాప్‌లో ఒక కాల్ వచ్చింది. కాల్ చేయగానే ఎస్పీ తక్షణమే స్పందించారు.

నిరాధార ఆరోపణలు కరెక్టు కాదని డీజీపీ అన్నారు. విజయవాడకు డ్రగ్స్‌తో ఏమాత్రం సంబంధం లేదన్నారు. అయినా కొందరు కావాలని ఆరోపణలు చేస్తున్నారన్నారు. స్పష్టంగా చెప్పినా పదేపదే ఆరోపణలు సరికాదన్నారు. ఆరోపణలు చేయవద్దని చెబుతున్నాం. గుజరాత్‌లో దొరికిన డ్రగ్స్‌తో ఏపీకి సంబంధం లేదు. ఒక గ్రామ్ కూడా విజయవాడకు రాలేదన్నారు.

**పోలీసుల త్యాగాన్ని మరువలేం..**

విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాన్ని మరువలేమని డీజీపీ అన్నారు. ఎలాంటి క్లిష్ట సమయంలోనైనా పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. రేపు పోలీసు ఫ్లాగ్ డే నిర్వహిస్తామన్నారు. కోవిడ్‌లో క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొన్నామని డీజీపీ అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com